ఇంటింటి కుటుంబ సర్వే సమగ్రంగా చేపట్టాలి



ఎస్‌హెచ్‌జీ సభ్యులకు శిక్షణను ఇస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించేందుకు జీహెచ్‌ఎంసీ మెహిదీపట్నం సర్కిల్–12 అధికారులు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం శాంతినగర్ క్లబ్‌లో సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సభ్యులతో కుటుంబ సర్వేపై శిక్షణను చేపట్టారు. ఈ శిక్షణా కార్యక్రమానికి 115 మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూపు (ఎస్‌హెచ్‌జీ) సభ్యులు, సర్కిల్–12 ఏఎంసీలు ఎం.నర్సింగ్, ప్రమీలా రాథోడ్ హాజరయ్యారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్వే ఫారమ్‌ను వివరించారు. ఇంటింటి కుటుంబ సర్వేను ఎలా చేపట్టాలో కూలంకుషంగా ఎస్‌హెచ్‌జీ సభ్యులకు వివరించారు. నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఏడు డివిజన్లలో ఈ నెల 6న ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం అవుతుందని చెప్పారు.

శుభాకాంక్షలు



జియాగూడ: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ జియాగూడ డివిజన్ కార్యదర్శి మహేష్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని మహేష్‌కుమార్ గౌడ్ కోరారు.



దీపావళి పూజల్లో బీజేపీ నాయకుడు దేవర శ్రీనివాస్ తదితరులు



దీపావళి పూజల్లో బి.శ్రీకాంత్‌చారి తదితరులు



బేగంబజార్‌లో లక్ష్మీ పూజ చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్, పప్పు మాత్రే



టపాసులు కాల్చుతున్న మహిళలు

అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా వ్యాపార వాణిజ్య సముదాయాల్లో, ఇళ్లల్లో ఘనంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రమిదలను వెలిగించి ఇళ్ల ముందు పెట్టి దీపావళిని నిర్వహించుకున్నారు. పలు ప్రాంతాల్లో బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. బాణాసంచాలు పేల్చి సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు. మరో వైపు టపాసుల కొనుగోళ్లతో స్టాళ్లు కిటకిటలాడాయి. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



మహాలక్ష్మీ దేవిగా జియాగూడ మహంకాళి



బొమ్మల కొలువులో చిన్నారి



జియాగూడ రంగనాథ ఆలయంలో..



దీపావళి టపాసులు కాలుస్తున్న చిన్నారులు



దీపావళి వేడుకల్లో చిన్నారి



మహేష్‌నగర్‌లో..



గోషామహల్‌లో రాష్ట్ర జాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు వాసు ముదిరాజ్

నేడు కోవెల రంగనాయక స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



పూజల్లో కార్యనిర్వహణాధికారి వసంత తదితరులు

గోల్కొండ: నేడు నానల్ నగర్ డివిజన్ ఫ్లోర్ మిల్ తిరుపల్లి గడ్డలోని కొవెల రంగనాయకస్వామి ఆలయంలో శివలింగ ప్రతిష్ఠాపనోహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి సి.వసంత తెలిపారు. సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని గణపతి పూజ, విశ్వక్‌సేన ఆరాధాన, వాసుదేవ, పుణ్యావచనం, రుత్విక్‌వరణం, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన తదితర కార్యక్రమాలు పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శనివారం, ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు



శివయ్యకు పూజలు చేస్తున్న శ్రీనివాస శర్మ

నాంపల్లి: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మల్లేపల్లి చౌరస్తా ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో వెలసిన హనుమాన్ ఆలయంలో పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు కాసుల శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయంలో కార్తీక మాస విశేషాలను ఆయన వివరించారు. రోజుకో ద్రవ్యంతో శివయ్యకు అభిషేకాలు ఉంటాయని తెలిపారు. ఈ నెల 3న తొలి ఆదివారం అన్నపూజ జరుగుతుందని తెలిపారు. ఈ పూజలు డిసెంబరు 1న పూర్తవుతాయని వివరించారు. కార్తీక మాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస శర్మ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అమావాస్య పూజలు



సూర్యనారాయణ మూర్తితో వెంకటేశ్

గౌలిపురా: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో లాల్‌దర్వాజాలోని ఆయన నివాసంలో దీపావళి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్యనారాయణ మూర్తి వెంకటేశ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వాదాలు అందజేశారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ, అభిషేక్

జియాగూడ: దీపావళి సంబరాలు మత సామరస్యానికి నిదర్శనం అని జియాగూడ మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ అన్నారు. దీపావళిని పురస్కరించుకొని సుమారు 100 మంది పేదలకు దుస్తులు, మిఠాయిలు, టపాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, కాంగ్రెస్ నాయకులు తూంకుట అరుణ్‌కుమార్, అభిషేక్, ఉమేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 144 సెక్షన్ ఎత్తివేయండి



గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్: నగరంలో 144 సెక్షన్ ఎత్తివేయాలని ఆల్ ఇండియా యాదవ్ మహా సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ నెల 2న నారాయణగూడ వద్ద యాదవులంతా పెద్ద ఎత్తున సదర్ వేడుకలు నిర్వహిస్తారన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటే సదర్ వేడుకలు ఎలా అవుతాయని ఆయన ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా నగరంలోని యాదవ సంఘాల నాయకులంతా శనివారం నారాయణగూడ చౌరస్తాలో పెద్ద ఎత్తున యాదవ సదర్ వేడుకలు చేపడుతున్నామన్నారు. యాదవ కులస్తులంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు వెంటనే ఆంక్షలు ఎత్తివేసి సదర్ వేడుకలకు సహకరించాలని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

డీఏ విడుదలపై హర్షం



గడ్డం జ్ఞానేశ్వర్

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ విడుదల చేయడంపై తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నాంపల్లిలోని కేంద్ర సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెం–122ను విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 డీఏను విడుదల చేసిందని వివరించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల పట్ల తనకు ఉన్న ప్రేమను చాటుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

సన్మానం



జీహెచ్‌ఎంసీ ట్రాన్స్‌పోర్ట్ విభాగం అమరేశ్వర్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

అబిడ్స్: జీహెచ్‌ఎంసీ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో సీనియర్ మెకానిక్ కె.అమరేశ్వర్ దంపతులను జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. 40 ఏళ్లుగా జీహెచ్‌ఎంసీలో సేవలందించిన ఆయన పదవీ విరమణ పొందడంతో ట్రాన్స్‌పోర్ట్ విభాగం ఉద్యోగులతో పాటు పలు విభాగాల నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా అమరేశ్వర్ మాట్లాడుతూ..నాలుగు దశాబ్దాలుగా విధులు నిర్వహించిన తనకు తోటి సహచర ఉద్యోగులే కాక అందరి సహకారంతో విజయవంతంగా సేవలందించానన్నారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర్, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు



పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు



భాగ్యలక్ష్మి దేవాలయంలో బీజేపీ నాయకులు

చార్మినార్: చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయానికి శుక్రవారం సైతం భక్తులు పోటెత్తారు. ధన్‌తేరస్ నుంచి మూడు రోజుల పాటు భక్తుల రద్దీ కొనసాగుతోంది. గంటల తరబడి భక్తులు క్యూ లైన్‌లలో అమ్మవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. చార్మినార్ దేవాలయం నుంచి చార్‌కమాన్, గుల్జార్‌హౌజ్ వరకు ప్రధాన రోడ్డుపై బారికేడ్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుంగా తగిన ఏర్పాట్లు చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్‌యంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, బీజేపీ నాయకులు కొడి మహేందర్, ఆలే జితేందర్, సుమన్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వెంకటేష్ తదితరులతో పాటు పలువురు అధికార, అనధికార ప్రముఖులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఖజానా పంపిణీ కొనసాగింది.

సంఘ భవనానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉద్యోగ జేఏసీ నేతలు

నాంపల్లి: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘానికి హైదరాబాద్‌లో సొంత భవనం లేదని, ఈ ఉద్యోగ సంఘ భవనానికి వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఉద్యోగ జేఏసీ నేతలతో పోలీస్ టవర్స్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు నాయకత్వంలో రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి వెయ్యి గజాల ప్రభుత్వ స్థలాన్ని భవనానికి కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాలికలను క్రీడల్లో ప్రోత్సహించాలి



వివిధ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులతో జిమ్నాస్టిక్ కోచ్ అలికాజో తదితరులు

గన్‌ఫౌండ్రీ: బాలికలను క్రీడల్లో ప్రోత్సహించాలని ప్రముఖ జిమ్నాస్టిక్ కోచ్ అలికాజో అన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ జిమ్నాస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ డిస్ట్రిక్ రిథమిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..8 ఏళ్ల నుంచి 14 ఏళ్ల వయస్సు గల విభాగాల వరకు పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. బాలికలను క్రీడల్లో ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా కైలాష్ సజ్జన్



సుల్తాన్‌బజార్: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా కైలాష్ సజ్జన్‌ను నియమిస్తూ ఆ విభాగం చైర్మన్ మన్నె సతీష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కైలాష్ మాట్లాడుతూ..తనపై అధిష్టానం పెట్టిన నమ్మకాన్ని నిలుపుకుంటానని తన బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తానన్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మన్నె సతీష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలగాలి



శాసన సభ స్పీకర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్ర కృష్ణ

గోల్కొండ: రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి సందర్భంగా శుభం కలగాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మిత్ర కృష్ణ శుక్రవారం స్పీకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాసన సభాపతికి పుష్పగుచ్ఛం అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు



సదర్ ఉత్సవాల్లో రాంబాబుయాదవ్

గోల్కొండ: యాదవ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాలు భారీ ఎత్తున జరిగాయి. కార్వాన్, గుడిమల్కాపూర్, మెహిదీపట్నం, గోల్కొండ తదితర ప్రాంతాల్లో యాదవులు తమ తమ దున్నలను ప్రత్యేకంగా అలంకరించారు. బ్యాండు బాజాలతో దున్నలను ఊరేగించారు. ఈ సందర్భంగా దున్నలు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. గోల్కొండ మోతీదర్వాజాకు చెందిన జి.రాంబాబుయాదవ్, అన్నూ యాదవ్, బద్రీ యాదవ్ తమ దున్నలను బాగా అలంకరించి మోతీ దర్వాజా వద్ద సదర్ ఉత్సవాల్లో ప్రదర్శించారు.

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షణీయం

కాచిగూడ: గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంపై బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాధుల వద్ద దీపావళి సంబరాలు





సమాధుల వద్ద దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చుతున్న దృశ్యాలు

చార్మినార్: పాతబస్తీలోని పలు హిందూ శ్మశాన వాటికల వద్ద హిందువులు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. తమ పూర్వీకుల సమాధుల వద్ద దీపాలు వెలిగించి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారి కుటుంబీకుల జ్ఞాపకాలను నెమరవేసుకొని సమాధుల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. మరోవైపు సమాధుల వద్దకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో తాత్కాలిక లైట్లను ఏర్పాటు చేసింది. దీంతో సమాధుల పరిసరాల్లో విద్యుత్‌కాంతుల వెలుగులు విరజిమ్మాయి.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి మణిలాల్‌షా తదితరులు



నివాళులర్పిస్తున్న నిర్మల్‌కుమార్‌యాదవ్ తదితరులు

అఫ్జల్‌గంజ్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్యాంక్‌బండ్ నెక్లెస్‌రోడ్డులోని ఆమె విగ్రహానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో షరీఫ్, శ్రీకాంత్, వాజీద్ హుస్సేన్, రవిరాజ్ పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో..

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు టీపీసీసీ కార్యదర్శి మణిలాల్‌షా, ప్రేమలత అగర్వాల్, విజయవర్ధన్ నాయకుడు, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న బజరంగ్‌సేనా నాయకుడు లక్ష్మణ్‌రావు తదితరులు

సుల్తాన్‌బజార్: దీపావళి అమావాస్యను పురస్కరించుకొని బజరంగ్‌సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దీపావళి అమావాస్య ఎంతో పవిత్రమైందని ఈ అమావాస్యకు అన్నదానం నిర్వహిస్తే సకల శుభాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ప్రతి అమావాస్యకు బజరంగ్‌సేనా అన్నదాన కార్యక్రమాలు వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తుందన్నారు. ప్రభు బీరాధర్, రవి, శ్రీకాంత్, విఠల్, రఘు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి



డాక్టర్ మహ్మద్ ఖరీమ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: వైద్యుల సేవలు వెలకట్టలేనివని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ పీస్ అంబాసిడర్ మహ్మద్ నజీబ్ అన్నారు. రెండు దశాబ్దాలుగా వైద్య రంగంలో పేద బడుగు వర్గాలకు సేవలు అందిస్తున్న డాక్టర్ మహ్మద్ ఖరీమ్‌ను శుక్రవారం టోలిచౌకీలోని మహ్మద్ నజీబ్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖరీమ్‌కు శాలువా కప్పి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ నజీబ్ మాట్లాడుతూ.. పేదలు నివసించే బస్తీల మధ్యలో ఆసుపత్రిని నిర్వహిస్తూ వచ్చిన ప్రతి రోగికి సేవలు అందిస్తూ ఎన్నో ప్రాణాలు నిలుపుతున్న డాక్టర్ ఖరీమ్ పేదల పాలిట ఆపద్బాంధవుడిగా పేరు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఫజల్, సమీర్, నయీం, హబీబ్ తదితరులున్నారు.